క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భువనగిరి: పట్టణ కేంద్రంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ సాయికృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వినాయక చౌరస్తా నుంచి కృష్ణ జువెల్లరి వరకు రోడ్డుకు ఇరువైపులా గల వాణిజ్య సముదాయాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. విద్యుత్ సరఫరాలో ఏర్పడే అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

చౌటుప్పల్ : మండలంలోని మల్కాపురంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం మల్కాపురం, తూప్రాన్‌పేట, ఖైతాపురం గ్రామాల పరిధిలో ఉదయం 6నుంచి 10గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ రాజుల సతీష్ శుక్రవారం తెలిపారు. అందుకు వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

పీసీసీ ప్రధాన కార్యదర్శులకు ఎమ్మెల్యే సన్మానం


జనగాం ఉపేందర్‌రెడ్డి, పల్లె శ్రీనివాస్‌గౌడ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

ఆలేరురూరల్ : పీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా నియామకమైన పల్లె శ్రీనివాస్‌గౌడ్, జనగాం ఉపేందర్‌రెడ్డిలు శుక్రవారం ఆలేరు ఎమ్మెల్యే, విప్ బీర్ల అయిలయ్యను కలిశారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో మదర్ డెయిరీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, నీలం పద్మ, ఎజాజ్, వెంకటేశ్వర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

చేనేత రుణాలు మాఫీ చేయాలని వినతి


వినతిపత్రం ఇస్తున్న చేనేత నాయకులు

రామన్నపేట, మోత్కూరు : చేనేత సంఘాల రుణాలు మాఫీ చేయాలని కోరుతూ పలువురు చేనేత సంఘం నాయకులు శుక్రవారం హైదరాబాద్‌లో తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, టీఎస్‌డీడీసీ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డిలను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మోత్కూరు చేనేత సహకార సంఘం అధ్యక్షుడు జెల్ది రాములు, చేనేత రాష్ట్ర నాయకుడు రాపోలు నర్సింహ, చేనేత సంఘాల నాయకులు చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు సిరిపురం చేనేత సహకార సంఘం అధ్యక్షుడు అప్పం రామేశ్వరం, చౌటుప్పల్ చేనేత సహకార సంఘం అధ్యక్షుడు కందగట్ల భిక్షపతి, నకిరేకల్ సంఘం అధ్యక్షుడు చిలుకూరి లక్ష్మీనర్సయ్య తదితరులు ఉన్నారు.

పనులు వేగవంతం చేయాలని నిరసన

గుండాల : మండల కేంద్రంలో నూతనంగా నిర్మించతలపెట్టిన గ్రంథాలయం భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మద్దెపురం రాజు మాట్లాడారు. గ్రంథాలయం భవన నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసి ఆరు మాసాలు గడుస్తున్నా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పనులు ముందుకు సాగడం లేదని ఆరోపించారు. నిర్మాణం పనుల్లో నాసిరకం మెటీరియల్ వాడుతున్నారని, పాఠశాలలు ప్రారంభమైనా గ్రంథాలయం పనులు పూర్తి కాకపోవడంతో విద్యార్థులు, పాఠకులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఆయన వెంట పార్టీ మండల కార్యదర్శి సత్యనారాయణ, అంజయ్య, బాలయ్య తదితరులున్నారు.

అర్హులందరికీ రైతు భరోసా ఇవ్వాలి

యాదగిరిగుట్ట : అర్హులైన రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని వ్యవసాయ కార్యాలయం వద్ద ఆయన రైతులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత చాలా మంది రైతులకు రైతు భరోసా డబ్బులు అందలేదన్నారు. రైతు భరోసా ఎందుకు రాలేదని అధికారులను అడిగితే నిర్లక్ష్యమైన సమాధానం ఇస్తున్నారని అన్నారు. ఆయన వెంట రైతులు మల్లయ్య, చంద్రయ్య, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

గొర్ల కాపర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా నర్సింహులు

ఆలేరురూరల్ : పట్టణానికి చెందిన జల్లి నర్సింహులు గొర్లకాపర్ల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా, జిల్లా డైరెక్టర్‌గా చుక్క గాజుల చంద్రయ్య శుక్రవారం నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారిని మండల కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గంగుల శ్రీనివాస్, జూకంటి ఉప్పలయ్య, మండల రామూర్తి, బండ జహంగీర్, జింకల భరత్, రాజుల వెంకటేష్, కటిక వెంకటేష్, నాగయ్య, నరసయ్య, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

అలంకారప్రాయంగా క్రీడా ప్రాంగణాలు

- మైదానాల్లో కనిపించని క్రీడా పరికరాలు
- నిర్వహణ లేక పిచ్చి మొక్కలతో అధ్వానంగా ఉన్న ఆట స్థలాలు
- వసతులు కల్పించకపోవడంతో ఆసక్తిచూపని క్రీడాకారులు



కొండ్రెడ్డిచెరువు క్రీడా ప్రాంగణంలో ఉన్న బండరాళ్లు


రేణికుంటలో పిచ్చిమొక్కలతో అధ్వానంగా ఉన్న క్రీడా మైదానం

రాజాపేట : గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో యువతను, క్రీడాకారులను ప్రోత్సహిస్తూ..వారిలోని నైపుణ్యాలను వెలికి తీసేందుకు గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు అలంకారప్రాయంగా మారాయి. మండలంలో 23 గ్రామ పంచాయతీలుండగా ప్రతీ పంచాయతీకి ఒకటి చొప్పున క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. క్రీడా ప్రాంగణాల్లో వ్యాయామం చేసే బార్‌లు, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో కోర్టులను ఏర్పాటు చేయాలి. కానీ ఇవేవి అక్కడ కనిపించవు. నిర్వహణ లేకపోవడంతో పిచ్చిమొక్కలతో దర్శనమిస్తున్నాయి. యువకులు ఆడుకునేందుకు ఎలాంటి ఏర్పాట్లు లేకపోవడంతో మైదానం వైపు వచ్చేందుకు యువకులు ఆసక్తి చూపడం లేదు. దీంతో క్రీడా ప్రాంగణాలు వెలవెలబోతున్నాయి.

నెరవేరని లక్ష్యం..

గత ప్రభుత్వం పల్లెల్లో క్రీడా ప్రాంగణాల ఏర్పాటుతో చేయడంతో పాటు ఆటలు ఆడుకునేందుకు ఆయా పంచాయతీలకు క్రీడా కిట్లను పంపిణీ చేసింది. కిట్టులో టీషర్టులు, క్రికెట్, వాలీబాల్, డంబుల్స్ అందజేశారు. ఈ క్రీడా సామగ్రి కిట్లు గ్రామ పంచాయతీ లోనే ఉండే విధంగా ఏర్పాటు చేసి అవసరమైన వారి పేర్లు రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఇవ్వాలి. మరుసటి రోజు ఆ కిట్లను తీసుకోవాల్సి ఉంటుంది. క్రీడా సామగ్రి కిట్లను యువకులకు, విద్యార్థులకు ఇవ్వడమే తప్పా తిరిగి తీసుకోకపోవడంతో ఇప్పుడు ఏ గ్రామ పంచాయతీల్లో క్రీడా కిట్లు లేవు. దీంతో పంచాయతీలకు క్రీడా కిట్లను ఇచ్చినా లక్ష్యం మాత్రం నేరవెరడం లేదు.

పిచ్చిమొక్కలు పెరిగాయి



మా గ్రామంలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాన్ని ఎవరూ పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం పిచ్చి మొక్కలు పెరిగి అధ్వానంగా ఉంది. క్రీడా ప్రాంగణంలో పెరిగిన పెచ్చిమొక్కలు తొలగించేందుకు చర్య తీసుకోవాలి. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాల్లో పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నాం.

– ఐరేని శ్రీధర్, రేణికుంట గ్రామస్తుడు

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య


సమావేశంలో మాట్లాడుతున్న విప్ అయిలయ్య

ఆలేరురూరల్ : పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. నియోజకవర్గవ్యాప్తంగా పలువురికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు రాని వారు అధైర్య పడొద్దన్నారు. ప్రతి గ్రామంలో మరో ముప్పై ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శులు జనగాం ఉపేందర్‌రెడ్డి, పల్లె శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఐనాల చైతన్య, మదర్ డెయిరీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ, గందమల్ల అశోక్, ఎజాజ్, వెంకటేశ్వర్రాజు, సాగర్‌రెడ్డి, తుంగ కుమార్, శ్రీకాంత్, బుగ్గ నవీన్, సిద్దిరాజు, శ్రీనివాస్, ఆంజనేయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషిచేయాలి

- డీఈఓ సత్యనారాయణ


రామన్నపేట : పుస్తకాలు అందజేస్తున్న డీఈఓ సత్యనారాయణ

బొమ్మలరామారం : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషిచేయాలని డీఈఓ సత్యనారాయణ అన్నారు. మండలంలోని జలాల్‌పూర్ జెడ్పీ హైస్కూల్ విద్యార్థులకు దయాలాల్ పటేల్ సమకూర్చిన నోట్‌బుక్స్‌ను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రోజారాణి, ఇన్‌చార్జ్ హెడ్మాస్టర్ నిర్మల జ్యోతి, ఉపాధ్యాయులు ఇటికాల మల్లేషం, సంయుక్త రాణి తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

రామన్నపేట : దాతల సహకారం అభినందనీయమని డీఈఓ కె.సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని బోగారం ప్రాథమికోన్నత పాఠశాలలో దాతల సహకారంతో సమకూర్చిన పుస్తకాలు, నోటు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గవ్వా జ్యోతి, ప్రధానోపాధ్యాయుడు ఎం.వెంకట్‌రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు కె.శేఖర్, దాతలు కూనూరు సాయికుమార్, కూనూరు మల్లేశం, ఊట్కూరి మంజుల, గండ్ల మమత, చింతల వెంకటేష్ ఏఏపీసీ చైర్మెన్ అంతటి ధనమ్మ, ఉపాధ్యాయులు విద్యారాణి, శ్రీలత, శేఖర్, సదానందం పాల్గొన్నారు.

భువనగిరి నియోజకవర్గ అభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి


సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : భువనగిరి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని పలు వార్డుల్లో రూ. 9.10 కోట్లు, మండలంలోని శివారెడ్డిగూడెం, ఇంద్రియాల, పెద్దరావులపల్లి, కప్రాయిపల్లి, జూలూరు గ్రామాల్లో రూ. 7.90 కోట్ల హెచ్ఎండీఏ నిధులతో చేపట్టిన సీసీ రోడ్లు, అండర్ డ్రెయినేజీ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. పట్టణ కేంద్రంలోని ఇందిరానగర్‌లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. పోచంపల్లి మినీట్యాంక్‌బండ్ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం పట్టణ కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్‌హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గంలో రూ.56 కోట్ల హెచ్ఎండీఏ నిధులతో పలు అభివృద్ధి చేపట్టినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదల సొంతింటి కలను నెరవేరుతుందన్నారు. అనంతరం చేనేత కార్మికులకు త్రిఫ్ట్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజన్‌రెడ్డి, హెచ్ఎండీఏ డీఈ రాజీమోహన్, ఏఈ వెంకన్న, పీఆర్ డీఈ దాసయ్య, ఏఈ దామోదర్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు తడక వెంకటేశం, మండల, పట్టణ అధ్యక్షులు పాక మల్లేశ్, భారత లవకుమార్, డీసీసీ ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి, సామ మధుసూధన్‌రెడ్డి, మర్రి నర్సింహా రెడ్డి, తడక రమేశ్, కొట్టం కరుణాకర్‌రెడ్డి, సామ మోహన్‌రెడ్డి, గునిగంటి రమేశ్, మార్కెట్‌కమిటీ డైరెక్టర్లు అంజిరెడి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రం- 1లో శుక్రవారం అమ్మమాట – అంగన్‌వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆటపాటలతో విద్యాబోధన చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ఎం.జంగమ్మ, ఆయా, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలు అందజేత

గుండాల : మండలంలోని సుద్దాల జెడ్పీ ఉన్నత పాఠశాల, బ్రాహ్మణపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రిటైర్డ్ హెచ్ఎం బత్తిని భిక్షపతిగౌడ్ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు డాక్టర్ బత్తిని గంగాధర్‌గౌడ్ శుక్రవారం నోట్‌పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో గడ్డమీది పాండరి, ఎంఈఓ అగ్గిరాములు, రాజబోసు, రవి, కుమార్, భారతి, ఉపాధ్యాయులు, పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సొసైటీ సేవలు మరింత విస్తృతం చేస్తాం



మాట్లాడుతున్న సద్ది వెంకట్‌రెడ్డి

భువనగిరి : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలను మరింత విస్తృతం చేస్తామని సొసైటీ డివిజన్ చైర్మన్ సద్ది వెంకట్‌రెడ్డి, జిల్లా వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ అన్నారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అన్నిదానాల కంటే రక్తదానం గొప్పదన్నారు. జిల్లా కేంద్రంలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేసేందుకు కార్యచరణ చేపడుతున్నామన్నారు. భువనగిరి పట్టణంలోని బస్టాండ్‌కు సమీపంలో 1200 నుంచి 2వేల గజాల వరకు ప్రభుత్వ స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేను, కలెక్టర్‌ను కోరామన్నారు. స్థలాన్ని కేటాయిస్తే అన్ని సదుపాయాలతో బ్లడ్ బ్యాంక్ నిర్మిస్తామన్నారు. ఈ నెల 21న భువనగిరిలో రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కార్యాలయన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ పట్టణ కమిటీ చైర్మన్ వెల్లంకి పురుషోత్తంరెడ్డి, డైరెక్టర్ చంద్రశేఖర్, రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలం


మాట్లాడుతున్న గోద శ్రీరాములు

మోత్కూరు : ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. మండల కేంద్రంలోని కేఆర్ భవన్‌లో శుక్రవారం నిర్వహించిన మండల మహా సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడతామన్నారు. ప్రపంచ బ్యాంకుల్లోని నల్లధనాన్ని తీసుకొస్తానని చెప్పి ప్రజలను పీఎం నరేంద్రమోదీ మోసం చేశారన్నారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను పార్టీ సీనియర్ నాయకులు తాడూరి లక్ష్మీనర్సయ్య ఆవిష్కరించారు. పులకరం మల్లేష్, మొగుళ్ల శేఖర్‌రెడ్డి, మాధవిల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు యానాల దామోదర్‌రెడ్డి, బొలగాని సత్యనారాయణ, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాశికంటి లక్ష్మీనర్సయ్య, జిల్లా కార్యవర్గ సభ్యుడు చేడె చంద్రయ్య, బోడ సుదర్శన్, ఉప్పల ముత్యాలు, కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, పట్టణ కార్యదర్శి అన్నెపు వెంకట్, నాయకులు చాపల అంజయ్య, నర్సింహ, రాములు, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

అవినీతి రహిత పాలన నరేంద్ర మోదీతోనే సాధ్యం


సమావేశంలో మాట్లాడుతున్న సాయిబాబా

భువనగిరి : దేశంలో అవినీతి రహిత పాలన ప్రధాని నరేంద్రమోదీతోనే సాధ్యమని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని అర్బన్ కాలనీలో ప్రధాని నరేంద్రమోదీ 11ఏళ్ల పాలనపై రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పట్నం శ్రీనివాస్, శ్యామ్‌సుందర్‌రెడ్డి, ఉమాశంకర్‌రావు, భిక్షపతి, జనగాం నర్సింహాచారి, బొర్ర రాకేష్, మేడి కోటేష్, రాళ్లబండి కృష్ణాచారి, ఉడుత భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్రం ప్రభుత్వం 11సంవత్సరాల కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లాలని బీజేపీ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి, మోత్కూరు పట్టణ ఇన్‌చార్జ్ మల్లెపాక సాయిబాబా అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఇందిరానగర్‌లో పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల అధ్యక్షతన వికసిత్ భారత్ సంకల్ప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కె.నాగార్జున్‌రెడ్డి, గౌరు శ్రీనివాస్, పోచం సోమయ్య, నాయకులు కందుకూరి ప్రకాష్, మరాఠి విజయలక్ష్మి, జినుకల దశరథ, అన్నెపు సత్యనారాయణ, చేకూరి మల్లేషం, తీగల శ్రీధర్, సోమేశ్వరి, వెంకన్న, మాసిరెడ్డి, రాజు పాల్గొన్నారు.

ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

మోత్కూరు : అధిక ఫీజులు వసూలు చేస్తూ ప్రైవేట్ విద్యాసంస్థలు దోపిడీకి పాల్పడుతున్నాయని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల శాంతికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫీజుల దోపిడీకి పాల్పడుతున్న ప్రైవేట్ విద్యా సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ వత్తాసు పలుకుతున్నాయని విమర్శించారు. బెస్ట్ అవైలబుల్ స్కీం పాఠశాల మూతపడుతున్నా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శేఖర్‌రెడ్డి, వంశీ, భాస్కర్, మండల కార్యదర్శి రాంపాక చందు, అనిల్, కరుణాకర్ తదితరులున్నారు.

క్రికెట్ కిట్లు అందజేత

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల ప్రాథమిక, జెడ్పీ ఉన్నత పాఠశాలలకు పూర్వ విద్యార్థి, దాత సాయికిరణ్ శుక్రవారం క్రికెట్ కిట్లను హెచ్ఎంకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాఠశాలల అభివృద్ధికి తనవంతు సహకారాన్ని అందజేస్తానని తెలిపారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని కాపాడాలి


కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

భువనగిరిటౌన్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని కాపాడాలని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్ అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో రెడ్‌క్రాస్ సొసైటీకి స్థలం కేటాయించాలని తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ హనుమంతరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడా మైదానంలో రెడ్ క్రాస్ సొసైటీకి ఇవ్వడంతో క్రీడా మైదానానికి స్థలం సరిపోదని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోనే మరోచోట స్థలం కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్‌గుప్తా, జిల్లా నాయకులు పాదరాజు ఉమాశంకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఉడుత భాస్కర్, రత్నపురం శ్రీశైలం, ఎదుగనిసంతోష్, గుళ్లనతిరుమలేష్, ఉషాకిరణ్, పెంటబోయిన నాగరాజు, నాగు వినోద్, తుమ్మల నగేష్ , పృథ్వీరాజు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు చేరాలి


మాట్లాడుతున్న జనగాం ఉపేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రాజారాం

ఆలేరురూరల్ : ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు చేరాలని కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు, పీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజారాం అన్నారు. శుక్రవారం పట్టణంలో డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆలేరు చుట్టపక్కల గ్రామాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో చేసిన కృషిని ప్రజలందరూ గుర్తించాలన్నారు. అనుభవం కలిగిన అధ్యాపకులు ఈ కళాశాలలో ఉన్నారని, కళాశాలలో సౌకర్యాలు మెరుగు పర్చాలనే సంకల్పంతో స్థానిక ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఈ విషయాన్ని గుర్తించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ తీసుకోవాలని కోరారు. కళాశాలలో చేరేందుకు ఆన్‌లైన్ ప్రవేశాలకు జూన్ 25వరకు రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉందన్నారు. కళాశాలలో విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం శిక్షణ కార్యక్రమాలు అందించనున్నట్లు తెలిపారు. సమావేశంలో కళాశాల దోస్త్ కోఆర్డినేటర్, అధ్యాపకులు ఉన్నారు.

విద్యార్థులకు మొక్కలు పంపిణీ


విద్యార్థులకు పండ్ల మొక్కలు పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ, ఎంఈఓ

వలిగొండ : మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థ అధ్వర్యంలో శుక్రవారం ప్లాంట్స్ గివింగ్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పండ్ల మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జితేందర్ రెడ్డి, ఎంఈఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకోజు భాస్కర్, స్వామి రాజ్, బత్తుల గణేష్, నిరంజన్ అలీ, పరుశరాములు, విక్రమ్, నాగరాజు, శ్రీనివాసులు, కానుగంటి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

అదనపు కోర్టులు సాధించుకుంటాం


మాట్లాడుతున్న బాల్యం వెంకటాచలపతి

చౌటుప్పల్ : అదనపు కోర్టులు సాధించుకునేందుకు కృషి చేస్తామని చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బాల్యం వెంకటాచలపతి అన్నారు. చౌటుప్పల్ కోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసుల సంఖ్య ప్రకారంగా చౌటుప్పల్‌కు అదనపు కోర్టు అవసరం ఎంతో ఉందన్నారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్‌రెడ్డి, ప్రతినిధులు అల్లి స్వాతి, జెల్ల రమేష్, జక్కర్తి శేఖర్, దేశగోని శ్రీశైలం, కిరణ్, ఖయ్యూం, న్యాయవాదులు ఊడుగు శ్రీనివాస్, ముత్యాల సత్తిరెడ్డి, తాడూరి పరమేష్, తడక మోహన్, కానుగుల వెంకటయ్య, రాధాకిషన్‌రావు, నర్సింహారెడ్డి, పరమేష్, స్వామి, శ్రీశైలం, శ్రీకాంత్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

ఆత్మకూరు(ఎం) : సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరమని ఎస్ఐ ఎస్. కృష్ణయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సైబర్ నేరాలపై ప్ర జలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అయనవెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

రామన్నపేట : మండలంలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన కలిమెర వెంకన్నకు మంజూరైన రూ .60వేలు, బజ్జూరి మహేష్‌కు మంజూరైన రూ. 57, 500లు, కొమ్ము రేఖ మంజూరైన రూ. 48వేలు, బీమగాని సాలయ్యకు మంజూరైన రూ. 22,500ల చెక్కులను శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బత్తుల నవీన్ కుమార్, రాచకొండ అనంతచారి, మెండె క్రిష్ణ, దాసరి మల్లేష్, నాలికె సంజీవ, బత్తుల శివ, దిండు శ్రావన్, బత్తుల గిరి, ముఖేష్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న వంద రోజుల ప్రణాళిక



అవగాహన ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ అధికారులు, సిబ్బంది

మోత్కూరు : మున్సిపాలిటీలో వంద రోజుల యాక్షన్ ప్లాన్ శుక్రవారం కొనసాగింది. ఈ సందర్భంగా పట్టణంలోని 11, 12వార్డుల్లో చెత్త సేకరణపై ర్యాలీ నిర్వహించారు. తడి, పొడి చెత్త, హానికరమైన చెత్తపై పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శానిటేషన్ సూపర్‌వైజర్ వీరస్వామి, రిసోర్స్‌పర్సన్‌లు, పారిశుద్ధ్య సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

4కేజీల కణితి తొలగింపు

భువనగిరి : పట్టణంలోని నిర్మల ఆస్పత్రిలో ఓ మహిళ కడుపులో నుంచి 4కేజీల కణితిని శుక్రవారం వైద్యులు తొలగించారు. బీబీనగర్ మండలం జమిలాపేట గ్రామానికి చెందిన రాణి కడుపులో నొప్పితో స్థానిక నిర్మల ఆస్పత్రికి వచ్చింది. వైద్యులు ఆ మహిళకు వైద్య పరీక్షలు నిర్వహించి కడుపులో కణితి ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఆస్పత్రిలోని డాక్టర్ ప్రశాంత్‌కుమార్, మధుకుమార్, దివిజ ఆధ్వర్యంలో రాణికి ఆపరేషన్ చేసి కణితిని తొలగించారు. ప్రస్తుతం రాణి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు.

గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

భువనగిరి : మండలంలోని బొమ్మాయిపల్లి లో శుక్రవారం భూ భారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ అంజిరెడ్డి రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూ భారతితో భూ సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కళ్యాణ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని గొల్లపెల్లి, మొగిలిపాక గ్రామాల్లో శుక్రవారం భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రైతుల నుంచి భూ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దశరథ, డిప్యూటీ తహసీల్దార్ పల్లవి , రెవెన్యూ అధికారులు మనోహర్, కర్ణాకర్ రెడ్డి, నాగేష్, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత


ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

భువనగిరి : మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన గుర్రం భిక్షపతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి స్నేహితులు శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 56వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నరసింహ, బాలేశ్వర్, గౌరారెడ్డి, దానయ్య, ఎల్లేశం తదితరులు ఉన్నారు.

గుండాల : మండలంలోని మరిపడిగ గ్రామానికి చెందిన నిరుపేద గూడెపు భారతమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ సహకారంతో శుక్రవారం స్థానిక బీఆర్ఎస్ నాయకులు మృతురాలి కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, వెంకటయ్య, రాజు ఉన్నారు.

తుర్కపల్లి : మండల కేంద్రానికి చెందిన బండారి చంద్రమౌళి ఇటీవల మృతి చెందారు. 1987లో పదో తరగతి చదువుకున్న పూర్వవిద్యార్థులు శుక్రవారం మృతుడి కుటుంబానికి రూ.14వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో రమణ, రమణాకర్, రాజు, జైని రాజేశ్వర్, వెంకటేశం ఉన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

రాజాపేట : నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఏడీఏ పద్మావతి అన్నారు. మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను శుక్రవారం విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లు, విత్తన కంపెనీల వివరాలు పరిశీలించారు. కొనుగోలు, విక్రయాల వివరాలు సరిగా ఉండేలా చూడాలని సూచించారు. తనిఖీల్లో వ్యవసాయ అధికారులు పద్మజ, కీర్తి, పూజ, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.


గ్రోమోర్‌లో తనిఖీలు చేస్తున్న అధికారులు